# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 14.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## మా అనుమతి లేకుండా

# కూల్చివేతలొద్దు

- ఏదో యుద్ధం జరుగుతున్నట్లుగా హైడ్రా వ్యవహరిస్తోంది
- అమీన్‌పూర్ కూల్చివేతలపై హైకోర్టు వ్యాఖ్యలు
- తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా




**జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మార్గదర్శకాలను తమకు సమర్పించే వరకు అక్రమ నిర్మాణాల విషయంలో హైడ్రా ఎలాంటి చర్యలకు దిగవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదని పేర్కొంది. అయితే చెరువుల పునరుద్ధరణ, నాలాలు, రోడ్ల ఆక్రమణల తొలగింపు వంటి పనులు చేయవచ్చని పేర్కొంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 165, 166 తదితరాల్లో ఉన్న 36 ఎకరాల్లో జరుగుతున్న కూల్చివేతలపై యథాతథ స్థితి పాటించాలని హైడ్రాకు ఆదేశాలు జారీచేసింది.**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మార్గదర్శకాలను తమకు సమర్పించే వరకు అక్రమ నిర్మాణాల విషయంలో హైడ్రా ఎలాంటి చర్యలకు దిగవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదని పేర్కొంది. అయితే చెరువుల పునరుద్ధరణ, నాలాలు, రోడ్ల ఆక్రమణల తొలగింపు వంటి పనులు చేయవచ్చని పేర్కొంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 165, 166 తదితరాల్లో ఉన్న 36 ఎకరాల్లో జరుగుతున్న కూల్చివేతలపై యథాతథ స్థితి పాటించాలని హైడ్రాకు ఆదేశాలు జారీచేసింది. హైడ్రా తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టిందని పేర్కొంటూ ఎంఏ షరీఫ్ హైకోర్టులో సోమవారం లంచ్‌మోషన్ రూపంలో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వారాంతాల్లో కూల్చివేతలు చేపట్టవద్దన్న న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరిస్తూ శనివారం ఉదయం 4.30 గంటలకు భారీగా సిబ్బందితో హైడ్రా, రెవెన్యూ, పోలీసు విభాగాలు కూల్చివేతలు ప్రారంభించాయని తెలిపారు. అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదిస్తూ.. కోర్టు ఉత్తర్వుల పేరుతో పిటిషనర్ వెయ్యి ఎకరాలు ఆక్రమించారని, ప్రభుత్వ భూమిలో ఉన్న నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చిందని పేర్కొన్నారు. అక్కడ జరిపిన నిర్మాణాలకు అనుమతులు లేవన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. భారీ నిర్మాణాలను కూల్చివేస్తున్న వీడియోలు పరిశీలించామని.. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయటం ఆందోళనకరమని పేర్కొంది. 'అంత పెద్ద నిర్మాణాలు చేపట్టడానికి అసలు అనుమతులు ఎలా ఇచ్చారు? నిర్మాణాలు జరిగిన తర్వాత అవి అక్రమమని, ప్రణాళికకు విరుద్ధంగా నిర్మించారంటే ఎలా? అక్రమ నిర్మాణాలు అయినా సరే సహజ న్యాయసూత్రాలు పాటించాలి. అంత పెద్ద నిర్మాణాలు కూలుస్తున్న దృశ్యాలు చూడటం బాధాకరంగా ఉంది. ఏదో యుద్ధం జరుగుతున్నట్లు హైడ్రా ప్రవర్తిస్తోంది. నిబంధనలు, మార్గదర్శకాలకు హైడ్రా కట్టుబడి ఉండాలి' అని స్పష్టం చేసింది. హైడ్రా కూల్చివేతలకు వ్యతిరేకంగా అనేక పిటిషన్లు దాఖలవుతున్నాయని తెలిపింది. కూల్చివేతలపై యథాతథ స్థితి విధిస్తున్నట్లు పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. మరో కేసులో.. కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామ పరిధిలో కొన్ని ప్లాట్లకు హైడ్రా కంచె వేసి బోర్డు పెట్టడంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. కేసులు కోర్టులు పెండింగ్‌లో ఉండగా కంచె వేయాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలి కదా? అని హైడ్రాను పశ్నించింది.

## దళితులకు మతం మారే

# స్వేచ్ఛ లేదా?



**బీసీ, ఎస్టీ, అగ్రవర్ణ పేదలకు లేని ఆంక్షలు వీరికే ఎందుకు?**

**దళితులకు వ్యతిరేకంగా నాటి రాష్ట్రపతి ఉత్తర్వులకు.. ఆ నలుగురు బ్రాహ్మణులే కారణం**

**మంద కృష్ణమాదిగ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ , ఏప్రిల్13:** క్రైస్తవ మతాన్ని స్వీకరించిన బీసీలు, ఎస్టీలు, అగ్రవర్ణ పేదలకు(ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ల పరంగా లేని ఆంక్షలు దళితులకు మాత్రమే ఎందుకున్నాయని.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నిలదీశారు. ఆనాడు దేవాలయాల్లోకి దళితులను రావద్ద న్నారు.. ఈనాడు ఇంకో దేవాలయానికి వెళ్లొద్దంటున్నారు.. ఇంకెంతకాలం ఈ వివక్ష అని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా వర్గాల మాదిరిగా దళితులకు మతం మారే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ వెలువడిన 1950నాటి రాష్ట్రపతి ఉత్తర్వు లను ప్రస్తుత రాష్ట్రపతి రద్దు చేయాలని, అందుకు ప్రధాని మోదీ చొరవ తీసుకోవాల ని కోరారు. ఆర్టికల్ 14, 15, 25 ప్రకారం నచ్చిన మతాన్ని ఎంచుకునే స్వేచ్ఛ దళితులకు ఉండాలన్నారు. దళిత క్రైస్తవుల కు ఎస్సీ హోదాను సుప్రీంకోర్టు నిరాకరిం చడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించింది. దీనికి హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ... 'ఆనాటి ప్రధాని నెహ్రూ, రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్, హిందూ మహాసభ సభ్యుడు కేఎం మున్షీ, క్రైస్తవుల ప్రతినిధి హెచ్‌జీ ముఖర్జీ... ఈ నలుగురు బ్రాహ్మణుల వల్లే దళితులకు వ్యతిరేకంగా ఆనాడు రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డాయని' విమర్శించారు. కుల వ్యవస్థ రద్దుపై బ్రాహ్మణుల వైఖరి వెల్లడించాలన్నారు. దళితులను గుడిలోకి రానివ్వకపోవడంతో క్రైస్తవులు వారిని చర్చిలోకి తీసుకెళ్లారని, మిషనరీల ద్వారా విద్యా, వైద్య సేవలను అందించారన్నారు. దళితుల మెడమీద కత్తిపెట్టి మతం గురించి శాసించడం ఘోరమైన అవమానంగా పేర్కొన్నారు. సిక్కు, బౌద్ధ మతాల్లో చేరిన దళితులకులాగా క్రైస్తవ దళితులకు ఎస్సీ హోదా ఇచ్చేవరకు ఉద్యమిస్తానని మంద కృష్ణ ప్రకటించారు.

**మంథని నియోజకవర్గ ప్రజలందరికి సేవ చేయా లని, విద్య, వైద్య, రవాణా, తాగు, సాగు నీరు లాంటి కనీస సౌకర్యాలను కల్పిం చాలని జీవితాంతం తపన పడిన తన తండ్రి మాజీ శాసన సభా స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పష్టంచేశారు.**



## శ్రీపాదరావు ఆశయ సాధనకు

# నిరంతరం శ్రమిస్తాం

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యాన్ని ఎవరు ఆపలేరు
- అనవసరంగా రాజకీయ విమర్శలు చేసే వారిని పట్టించుకోం
- ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

**మంథని, ఏప్రిల్ 13 (వాస్తవం):** మంథని నియోజకవర్గ ప్రజలందరికి సేవ చేయా లని, విద్య, వైద్య, రవాణా, తాగు, సాగు నీరు లాంటి కనీస సౌకర్యాలను కల్పిం చాలని జీవితాంతం తపన పడిన తన తండ్రి మాజీ శాసన సభా స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పష్టంచేశారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. శ్రీపాదకాలనీలో ఏర్పాటు చేసిన శ్రీపాద రావు విగ్రహాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆవిష్కరించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. శ్రీపాదరావు స్ఫూర్తితో ప్రజాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లో పని చేస్తామన్నారు. తన తండ్రి శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మంచి పేరు తీసుకు వస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యాన్ని ఎవరు ఆపలేరన్నారు. అనవసరంగా రాజకీయ విమర్శలు చేసే వారిని పట్టించుకోమన్నారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ.. శ్రీపాదరావు రాజకీయ జీవితం ప్రజా సేవ చేయాలనే వారికి ఆదర్శప్రాయమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన భౌతికంగా దూరమైన ఇన్నేళ్ళు ప్రజల గుండెల్లో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు ఐలి ప్రసాద్, వొడ్నాల శ్రీనివాస్, శశిభూషణ్‌కాచే, ముస్కుల సహేందర్‌రెడ్డి, సెగ్గెం రాజేష్, కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆదివాసీ, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చేస్తాం

**రోడ్ల నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు వచ్చేలా చర్యలు : సీఎం రేవంత్**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** రాష్ట్రంలోని ఆదివాసీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాల కోసం చెక్ డ్యామ్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులకు అటవీశాఖ అనుమతులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి సీతక్క నేతృత్వంలో గిరిజన, ఆదివాసీ ఎమ్మెల్యేల బృందం సీఎం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిసి ఏజెన్సీ ప్రాంతాల్లోని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. గిరిజన రైతులు సాగు భూముల్లో బోర్లు వేసుకోవడానికి అనుమతులపై సానుకూలంగా స్పందించారు. ఐటీడీఏలను మరింత బలోపేతం చేస్తామని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోటా పెంచే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.



వాస్తవం



## నజీర్‌పల్లి 12వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



వాస్తవం : జైపూర్

జైపూర్...మండలం ఇందారం గ్రామంలోని నజీర్‌పల్లి 12వ వార్డులో ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. సుమారు రూ.3 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులను గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ, వార్డు సభ్యులు వొళ్లాల కిరణ్, ఆకుతోట లావణ్య చందు, చేగొండ శ్రీను, దగ్గుల రమేష్, బేధ లాస్య ప్రసాద్, మాడుగుల శంకర్, పులి వెన్నెల సతీష్ పాల్గొన్నారు. అలాగే గ్రామ నాయకులు పాగల పున్నం యాదవ్, నల్లి శ్రీకాంత్, సాయి, యువనాయకులు చిప్పకుర్తి సతీష్ తదితరులు హాజరయ్యారు.గ్రామాభివృద్ధి దిశగా మరిన్ని పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## వేలాల గ్రామములో రోడ్డు భద్రతపై గ్రామసభ



వాస్తవం : జైపూర్

జైపూర్....ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వేలాల గ్రామపంచాయతీలో రోడ్డు భద్రతపై ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ దేగ స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. కారు డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలి, ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణించకూడదని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుందిల్లా రాజలింగు, పంచాయతీ కార్యదర్శి రాకేష్, వార్డ్ సభ్యులు ప్యాగ లక్ష్మి, సుందిల్లా అనసూర్య, గూడూరి పర్వతాలు, శిశిందర్ యాదవ్, మీసాల రాజు, గ్రామ నాయకులు దేగ నగేష్ పటేల్, గట్టయ్య, ప్యాగ చెందు, గ్రామస్థాయి అధికారులు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో

## దుమాల జట్టు విజయం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో దుమాల గ్రామానికి చెందిన జట్టు విజయం సాధించింది. మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన ఈ పోటీల్లో పది రా జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దుమాల జట్టు గెలుపొందింది.విజేత జట్టుకు మండల నాయకులు మొదటి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మరియు జట్లు పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

### 33 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## "రక్తదానం మహాదానం" నినాదంతో ఎస్టిపిపిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

వాస్తవం : జైపూర్

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్టిపిపి బ్యాచిలర్ ట్రైనీ హాస్టల్‌లో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సహాయార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శిబిరాన్ని ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి ప్రారంభించారు. ఆయనతో పాటు ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా, ఎస్సీ అసోసియేషన్ ప్రతినిధి జోగు పర్వయ్య, ఎస్టి బ్రాంచ్ అధ్యక్షుడు శ్రీ బానోత్ తిరుమల్ రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్టిపిపి అధికారులు, సిబ్బంది, పవర్ మేక్ కంపెనీ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఈడి చిరంజీవి మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి కేవలం స్మరణదినం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం, సమానత్వానికి కట్టుబడే రోజు అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ "రక్తదానం-- మహాదానం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కుల, మత భేదాలకు అతీతంగా స




మానత్వ భావన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్ మాట్లాడుతూ, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. సేకరించిన రక్తం గర్భిణీలు, తలసేమియా, సికిల్ సెల్ రోగులకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా చిరంజీవిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జీఎం ఎస్టిపిపి ఎం. నరసింహారావు, సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధేష్ జఖహార్, మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. జానకి ప్రభాకర్, ప్లాంట్ హెడ్‌లు, అధికారులు, బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశాలకు ఎమ్మెల్యే హాజరు

వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలం కన్నాపూర్,రాజాపూర్,లింగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సోమవారం జరుపుకున్న గృహ ప్రవేశాలకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కన్నాపూర్ లో బండి కొమురమ్మ -- సదయ్య దంపతులు, రాజాపూర్ గ్రామంలో రెడ్డి వర్ష - జంపయ్య దంపతులు, లింగాపూర్ గ్రామంలో నాగండ్ల సృజన - రాజు దంపతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వారు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశాలు జరుపుకున్న సదరు దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, కన్నాపూర్ గ్రామ సర్పంచ్ నూనె రమ శ్రీనివాస్, ధర్మారం సర్పంచ్ చింత రెడ్డి పద్మ,, పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వ



య్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, కన్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికొండ సదానందం చారి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, వంగల రవీందర్ రెడ్డి, చింత రెడ్డి సునీత, కాటం సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, లింగారెడ్డి, గండికోట రవి, నూనె శ్రీకాంత్, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు నాంపల్లి సదయ్య, నాంపల్లి రవి, నాంపల్లి సదయ్య, లింగయ్య, వెంకటేష్, రాస మల్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి

## హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీను



వాస్తవం : హుస్నాబాద్

ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సర్కిల్ ఇన్స్ పెక్టర్ కొండ్రు శ్రీను అన్నారు. హుస్నాబాద్ మండలంలోని పొతారం(ఎస్) గ్రామంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీను హాజరై గ్రామస్తులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీ ఐ శ్రీను మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని సీ ఐ శ్రీను సూచించారు. ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం రాంరావుపల్లి సర్పంచ్ నరాగుల వాణి - గంగ స్వామి, ఉప సర్పంచ్ గుండెకర్ల రాములు, పెద్ది బీరయ్య, పెద్దిగారి రాధ, గొజ్జిగారి గంగయ్య, శివుని విజయలక్ష్మి -శేఖర్,బట్టు రామరాజు, మాజీ సర్పంచ్ కమలాకర్ రావు, ఆది రవీందర్, సీనియర్ నాయకుల సమక్షంలో సోమవారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ సడక్ పథకంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, ఆది రవీందర్, ఉపాధ్యక్షులు గడికొప్పుల జీవన్, కూతురు మహేందర్ రెడ్డి, ఎన్గల్ గ్రామ ఉపసర్పంచ్ మేకల జలంధర్, యువ మోర్చా అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, నాయకులు అజ్మీర రవి, ఏగోళం గణేష్, గంగిపల్లి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు ఎనలేనివి

## నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



వాస్తవం : మంథని

శ్రీపాద కాలనీలో గోవిందుల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన శ్రీపాద రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావుని స్మరించుకుంటూ వారు చేసినటువంటి సేవలను కొనియాడారు. శ్రీపాదరావు తనయలు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి ఆశ సాధనలో ఎల్లప్పుడూ ముందుంటు ఈ మంథని ప్రాంత అభివృద్ధి కోసం వారు కృషి చేస్తున్నారని రాష్ట్రంలోని అత్యధిక నిధులు తీసుకురావడంలో శ్రీధర్ బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని విజయ రమణారావు అన్నారు. దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎంతో హుందాతనానికి, విలువలకి మారుపేరుగా నిలిచారనీ అన్నారు. ఆయన 1999,ఏప్రిల్ 13న నక్సలైట్ల తూటాలకు బలయ్యారని. ఈ రోజున ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా జరపాలని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,శ్రీపాద రావు అభిమానులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# బాధ్యతగా వాహనాలు నడిపితే...ప్రమాదాలకు చెక్



## స్థానిక ఎస్ఐ జిల్లెల రమేష్

వాస్తవం : చందుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో స్థానిక ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వాహనదారుడు సురక్షితంగా ఇంటికి చేరుకోవడం ముఖ్యమని తెలిపారు. అధిక స్పీడు, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం తో ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రజల సహకారంతోనే ప్రమాదాలు తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద, ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్,వార్డు సభ్యులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు , ఆశ వర్కర్లు, వివో సంఘ సభ్యులు , గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల ప్రదాత బి పి మండల్ వర్ధంతి

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో మండల్ కమిషన్ రూపశిల్పి, బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ 44వ వర్ధంతిని బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ దండి లక్ష్మి మాట్లాడుతూ... బీపీ మండల్ బీసీ లకు 27 శాతం రిజర్వేషన్స్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కల్పించిన గొప్ప మహనీయుడని, అసెంబ్లీ, పార్లమెంట్ లలో బీసీ లకు రిజర్వేషన్స్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని గుర్తు చేశారు. సింగిల్ విండో మాజీ ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య మాట్లాడుతూ.. చట్ట సభలలో బీసీ లకు రిజర్వేషన్ లు కల్పించాలని, బీసీ లు ఉన్నత చదువు లు చదవాలని, రాజకీయంగా ముందుకు రావాలన్నారు. జేఏసీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ... అభినవ అంబేద్కర్ బీపీ మండల్ అని, బీపీ మండల్ సూచించిన అన్ని సిఫార్సులను అమలు చేయాలని, హుస్నాబాద్ పట్టణంలో సామాజిక సంస్కర్త లైన మహాత్మ జ్యోతి బా పులే, సావిత్రి బాయి పులే, జగ్జీవన్ రామ్, బీపీ మండల్ ఇంకా అనేక సామాజిక పరివర్తకుల విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ... బీసీ లకు ప్ర త్యేకంగా కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,బీసీ లు ఉద్యమాలలో ముందు ఉండాలన్నారు.బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతు.. కేంద్రం బీసీ లకు చట్ట సభలలో రిజర్వేషన్స్ కల్పించకపోతే గద్దె దించుదామని అన్నారు.జనజాగృతి కళాసమితి అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్ మాట్లాడుతూ.. మహనీయుల జయంతి, వర్ధంతి లను జరుపుతూ వారి అడుగు జాడలలో నడువాలన్నారు .బీసీ సంఘం రాష్ట్ర నాయకులు నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు నామినేటెడ్ పదవులలో గుర్తింపు ఇవ్వాలని అన్నారు.తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి సంక్షేమం కోసం అధిక బడ్జెట్ కల్పించాలని, విద్యా, ఉద్యోగాలలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.సామాజిక విశ్లేషకులు వడ్డేపల్లి మల్లేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ తో ప్రభుత్వం ఏర్పాటు చేసి బీహార్ కు ముఖ్యమంత్రి గా ఉంటూనే కాంగ్రెస్ లో ఉన్న అవినీతి పరుల పై కమిషన్ వేసిన మహనీయుడు బీపీ మండల్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,నాంపల్లి సమ్మయ్య, వేల్పుల రాజు, బొల్లంపల్లి ప్రసాద్, బుర్ర వెంకన్న,బుర్ర జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వోత్తమ విద్యార్థులకు సత్కారం

## ఇంటర్ ఫలితాలలో అపోలో కళాశాల విద్యార్థుల ప్రభంజనం

వాస్తవం : హుస్నాబాద్

ఇంటర్ పరీక్ష ఫలితాలలో హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మీడియట్ వొకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపిహెచ్ డబ్ల్యూ) గ్రూప్ ఆరే మాధవి 500 మార్కులకు గాను 465, ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఈటి)లో భూక్య వసంత 439, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్ టి)లో ఎం. శ్రీ చరణ్య 390, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ (ఎసిపి)లో కే. రాజేష్ 365, ద్వితీయ సంవత్సరంలో ఎంపిహెచ్ డబ్ల్యూ లో 1000 మార్కులకు గాను కే. సుజాత రాణి 969, ఈటీలో లింగాల ప్రవీణ్ 958, ఎల్ఎండిటి లో జి. మహేందర్ 918, ఎసిపిలో బి. శ్రీకర్ 909, ఎంఎల్ టి లో సిహెచ్. శివ 836 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులను సర్వోత్తమ విద్యార్థులుగా ప్రశంసిస్తూ హుస్నాబాద్ ఏసిపి



సౌదారపు సదానందం పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... విద్యార్థులు ఇదే ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత చదువుల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోదించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వేముల గణేష్ మాట్లాడుతూ... విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి కన్న తల్లితండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చదువుకున్న విద్యాలయాలకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమత వేములతో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ సైనికుడు రచయిత డాక్టర్ పెరుక రాజుకు వేటూరి సాహితి పురస్కారం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సైనికుడు రచయిత, ప్రముఖ జాతీయ కవి, గేయకవి, రచయిత, అనువాదకుడు, మై గిఫ్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పెరుక రాజు సాహిత్య రంగంలో చేసిన విశిష్ట సేవలకు ప్రతిష్ఠాత్మక "వేటూరి సుందర రామమూర్తి సాహితీ పురస్కారం--2026" లభించింది. సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా పెరుక రాజు చూపుతున్న అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ఈ గౌరవం వరించింది. హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజనమ్మ, సరస్వతి ఉపాసకులు శ్రీ దైవజ్ఞ శర్మ, తెలంగాణ శాసన మండలి ఉపాధ్యక్షుడు బి ప్రకాశ్, ప్రముఖ నటుడు జబర్దస్త్ చిట్టిబాబు, చిత్ర దర్శకుడు,నిర్మాత జి విజయ్ కుమార్, తదితరులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం

వాస్తవం : గంభీరావుపేట

మహిళలు, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమాలు గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ స్కూలు వద్ద గల 4 అంగన్వాడి కేంద్రాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, సంరక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా లభించే ఆహార పదార్థాలు,చిరుధాన్యాలతో ఆరోగ్యకరమైన వంటకాల ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు తల్లులకు పోషక విలువలతో కూడిన వంటకాలను తయారు చేసే విధానాన్ని వివరంగా చూపించారు. అనంతరం తల్లులు, సంరక్షకుల మధ్య వంటల పోటీలు నిర్వహించి వారి ప్రతిభను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి వంటకంలో ఉపయోగించిన పదార్థాల పోషక విలువలను వివరించారు. సమతుల ఆహారం తీసుకో



వడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూపర్ వైజర్ వనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ-నర్సయ్య గౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పిట్ల శ్రీమతి వరలక్ష్మి, ఎగదండి స్వామి, రాజనర్సు,దేవరాజ్, అర్జున్ అంగన్‌వాడీ టీచర్లు శ్రావణి,భాగ్య, రాధమ్మ, శోభ, ఆయాలు,తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు




వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర ఫోటోకు పూలదండలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగం అంబేద్కర్ రచించి సామాజిక న్యాయానికి అపారమైన స్వేచ్ఛను కల్పించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జితేందర్ అన్నారు. భారత రాజ్యాంగ డాక్టర్ అంబేద్కర్ బోధించు,సమీకరించు, పోరాడు అనే సందేశాన్ని అనుసరిస్తుసామాజిక మార్పుకు విద్య ఒక శక్తివంతమైన సాధనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యయులు జెలందర్ రెడ్డి, బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, మహేష్, బన్నాజీ, శ్రీనివాస్, సాగర్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గట్రాపల్లి గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, గట్రాపల్లి గ్రామంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి 99 రోజుల " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, గట్రాపల్లి సర్పంచ్ ఆత్రం గంగుబాయి మాట్లాడుతూ, ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం, మరియు మద్యం తాగి వాహనాలు నడపడం వలన ఎక్కువ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ప్రయాణం చేసేటప్పుడు,వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం సీటు బెల్టు పెట్టుకోవడం వంటి రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని, ఎట్టి పరిస్థితులలో మద్యం తాగి వాహనాలు నడపరాదని, ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకొని నిబంధనలకు అనుగుణంగానే



వాహనాలు నడపాలని,గట్రాపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు సూచించారు, ఈ రోడ్డు భద్రత అవగాహన సదస్సులో వార్డ్ మెంబర్ కూడ్మేత జ్యోతి, ప్రధాన కార్యదర్శి పెందురు ప్రభాకర్, ఇస్రు,జంగు, శేఖర్, ప్రవీణ్,శ్రీరాములు యువత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా వీణా రాజేంద్ర పాల్గొన్నారు. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్, మండల బీసీల అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీణఅజామ్, జిల్లా వ్యవసాయ ప్రధాన కార్యదర్శి దమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎలుక రాజు, పెద్దూరు గణేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఎదుల్,కుకునూరు రాజనర్సు, గ్రామ పంచాయితీ సెక్రెటరీ సాయి, గ్రామ పాలకవర్గం పాల్గొని ఇద్దరమ్మా ఇల్లును ప్రారంభించారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టుల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టుల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

వాస్తవం



## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



వాస్తవం : రామగిరి

ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో జల్లారం,లద్నాపూర్ గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన అలైవ్ ఎరైవ్ కార్యక్రమం ( రోడ్డు భద్రత,వాహన దారులు తీసుకోవసిన చర్యల గురించి ) నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డి సి పి,ఏసిపి మడత రమేష్,రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి,జీడికే టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు హాజరు అయి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని,అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు.హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా వాహనదారులు పూర్తిగా ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు.అనంతరం రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## దళారులను నమ్మి మోసపోవద్దు



### ఎమ్మెల్యే మందుల సామేలు

వాస్తవం : అడ్డగూడూరు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దాన్యం దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర 2389 పొందాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రోడ్డుపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడ్డగూడూరు ఎస్ఐ వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తలూరి సోమ నారాయణ, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, ఏవో పాండురంగ చారి, సీఈఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఉపసర్పంచ్ లింగమల్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, పలు గ్రామాల సర్పంచులు,నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా తొలగింపుపై ఉద్రిక్తత

### ఇందారం బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నేతల నిరసన



వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లాలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది.నిన్న జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు రాజీవ్ రహదారి ఇందారం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గులాబీ జెండాలు, తోరణాలను స్థానిక కాంగ్రెస్ నాయకులులే తొలగింపచేసారని వివాదానికి దారి తీసింది. ఇందారం బస్టాండ్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను మాత్రమే కాకుండా, ఇప్పటికే ఆవిష్కరించిన జెండాను కూడా తొలగించి చెత్త ట్రాక్టర్‌లో తరలించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ చర్య మంత్రి ఆదేశాలతోనే జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు ట్రాక్టర్‌ను అడ్డుకుని నిరసన చేపట్టారు. అరికె సంతోష్ యాదవ్, మహమ్మద్ అమీర్, గండు సత్యనారాయణ, తుంగపిండి శేఖర్ తదితరులు పాల్గొని, ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, రాజకీయ ప్రతీకార ధోరణి అనుసరిస్తున్నారని ఆరోపించారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

### జిల్లా రవాణా శాఖ అధికారి వి లక్ష్మణ్

### వాహనదారులతో ప్రతిజ్ఞ



వాస్తవం : సిరిసిల్ల

రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి వి లక్ష్మణ్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆఫీసులో సోమవారం ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. వాహనదారులందరు భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, నిదానంగా ప్రయాణించడం, రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు.. ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలని లక్ష్మణ్ కోరారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆఫీసుకు వచ్చిన వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎం వి ఐ పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది కల్పన, రమ్య, సౌమ్య, పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమ్మె పట్ల మంత్రి జోక్యం చేసుకోవాలి

### ఎర్రవెల్లి ముత్యంరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి




వాస్తవం : మంథని

విద్యుత్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది.సోమవారం సిఐటియు పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు సమ్మె శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు కోరడం లేదని కనీస డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారని అన్నారు. వీరి సమ్మె పట్ల రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని కోరారు.అలాగే విద్యుత్ పర్మనెంట్ ఉద్యోగులు సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే దశల వారి ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏలువుల సురేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్,విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ర్యాలీ




వాస్తవం : హుస్నాబాద్

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున ఆర్టీసీ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఆర్టీవో డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కాగా ఈ యొక్క ర్యాలీ హుస్నాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రారంభమై మల్లె చెట్టు చౌరస్తా మీదగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. ర్యాలీలో భాగంగా పట్టణ ప్రజలందరికీ రోడ్డు భద్రత పై అవగాహన్ని కల్పిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించి నినాదాలు ఇస్తూ వెళ్లారు. ఆర్టీసీ డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకన్న, హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ప్రజలు రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు.

## ఐకేపీ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని రైతులు లాభాలు పొందాలి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని రైతులు ప్రభుత్వం ఆమోదించిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను విని యోగించుకుని తమ ధాన్యాన్ని విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు షేక్ సబీరా బేగం గౌస్ సూచించారు.మార్కెట్ కమిటీ కార్యాలయంలో మాట్లాడిన ఆమె, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని రైతులను కోరారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, ఎలాంటి తడిపాలు లేకుండా (శుభ్రంగా, నాణ్యంగా) ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.త్వరలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని, రైతులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# 300 కోట్ల ఫారెస్ట్ ల్యాండ్‌ని కబ్జా నుండి కాపాడండి

### అధికారులు స్పందించండి

### జయసింహ రాచమల్ల

వాస్తవం : రాజేంద్రనగర్

300 కోట్ల విలువ చేసే ఫారెస్ట్ ల్యాండ్ కబ్జాలకు గురవుతున్నా అధికారులకు కనిపించడం లేదా అని శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జయసింహ రాచమల్ల ప్రశ్నించారు. సోమవారం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి కొత్వాల్గుడా డివిజన్ లోని 626 సర్వే నెంబర్ లో కబ్జాకు గురైన స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అక్రమ లేఔట్ పనులపై అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా మీడియాతో జయసింహ మాట్లాడుతూ... 626 సర్వే నెంబర్ లో గల 176 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ లో 9.5 ఎకరాల భూమిని బడా బాబుల అండదండలతో యథేచ్ఛగా కబ్జా జరిగిందన్నారు. వెంచర్ లేఔట్ చేసి సామాన్య ప్రజలకు ప్లాట్లుగా అమ్మి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ భూమి విషయంలో రక్షకులే భక్షకులు ఎందుకయ్యారని ప్రశ్నించారు. ఈ కబ్జా బాగోతం అధికారులకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. ఆర్ ఐ నుండి కలెక్టర్ దాకా చూసి చూడనట్టు కళ్ళు మూసుకుంటున్నారంటే అందులోనే అంతర్యం ఏమిటోనని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులే ప్రశ్నించే ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన నాడుస్తున్నదా లేదా కబ్జాల పాలన నడుస్తున్నదా అని ప్రశ్నించారు. ఈ అక్రమ వెంచర్ లో సామాన్యులు ఎవరు ప్లాట్ కొని మోసపోవద్దని సూచించారు. ఇది ప్రభుత్వ భూమి ఎప్పటికైనా మళ్ళీ ప్రభుత్వం అధీనంలోకి రావాల్సిందే నని జాగ్రత్త పడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఅరెస్ శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ల 119,118 అధ్యక్షులు కొన్నమొల్ల శ్రీనివాస్, కొలను ప్రదీప్ రెడ్డి, కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మడపటి పరిమేశ్వరి నరేందర్, 118 డివిజన్ జనరల్ సెక్రటరీ చిన్నగండు రాజేందర్, మంచర్ల శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, రమేష్ రాథోడ్, శేఖర్, రాచమల్ల కార్తిక్, శ్రీకాంత్, చంద్రశేఖర్, గుంటి చరణ్, యాదయ్య, హనుమంతు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### ప్రాణాలు కాపాడితే రూ. 25 వేల బహుమతి

### సి పి గౌస్ అలాం

వాస్తవం : శంకరపట్నం

ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శంకరపట్నం మండలం నల్ల వెంకయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ ని





యమాలు పాటించాలని ,హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని పేర్కొన్నారు.అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా వాహనదారులు పూర్తిగా ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం తరఫున 25 వేల రూపాయల నగదు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, రూరల్ సీఐ పులి వెంకట్, డాక్టర్ శ్రావణ్ కుమార్, సర్పంచులు పూదరి రాజు, మేడుదుల నాగలక్ష్మి, కుమార్ యాదవ్, గోదారి రాజేంద్రప్రసాద్, ఊకంటి మాధవి , పులికోట ప్రేమలత, ఉపసర్పంచులు కొండాల్ రెడ్డి, దండు రాజేష్, గ్రామ ప్రజలు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

# మంథని మండలంలోని పలు గ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన

### డిసిపి బి రామ్ రెడ్డి,ఏసిపి ఎం రమేష్

వాస్తవం : మంథని

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంథని మండలంలోని పలు గ్రామాల లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని మంథని పోలీసు వారి ఆధ్వర్యంలో ఎగ్లాస్పూర్ గ్రామంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి,గోదావరిఖని ఎసిపి ఎం రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తిస్తేనే ప్రమాదాలను తగ్గించి సురక్షిత,రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చు.వాహదారులు సురక్షిత ప్రయాణం తో ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలి అని రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి వాహనం పై బయలుదేరి పని ముగించుకుని మరల తిరిగి ఎలా అయినా కాదు... ప్రాణాలతో ఇంటికి సురక్షితంగా చేరుకోవాలి అన్నారు.ఇటీవల మంథని లో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు.ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం,సీట్ బెల్ట్ ధరించకపోవడం,మద్యం సేవించి డ్రైవింగ్ చే





యడం,సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని చెప్పారు.వాహనదారులు తమ భద్రత కోసం, తమ కుటుంబాల కోసమే ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. పోలీసులు సేకరించిన ప్రమాదాల వివరాలను విశ్లేషించగా,ఎక్కువ ప్రమాదాలకు వాహనదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని వెల్లడైంది అన్నారు.కారు,లారీ,బైక్, ట్రాక్టర్ డ్రైవర్లు సైతం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ,ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.రాంగ్ రూట్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు.ప్రజల సహకారం లేకుండా పోలీసుల ప్రయత్నాలు ఫలించవు.అందరూ కలిసి పనిచేస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చు అని తెలిపారు.పోలీసులు ఈ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు యువత అందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని,మిగతా వారితో పాటించేలా చేస్తామని ప్రమాద రైతు ప్రాంతంగా ఏర్పాటుకు తమ వంతు కృషి తప్పక చేస్తామని ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంథని పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ కే.శ్రీనివాస్,పి.మల్లయ్య, పి సుదర్శన్,పిసి డి.వంశీకృష్ణ,పిసి.టీ అనిల్ కుమార్,పిసి.రామకృష్ణ,ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను వినియోగిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే
### రూ.25 వేల ప్రోత్సాహకం
### రోడ్డు భద్రత నిబంధనలు
### పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఏరైవ్ - ఏలైవ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ కేసులు, ఇతర రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో




సుమారు 30 మంది బాధితులకు ఈ సహాయం అందించినట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీస్ కేసుల్లో చిక్కుకుంటామనే అపోహలు ప్రజల్లో ఉన్నాయని, అలాంటి భయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహ వీర్ పథకం క్రింద రూ.25 వేల ప్రోత్సాహకం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట గోల్డెన్ అవర్‌గా ఉండి, ఈ సమయంలో సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో పిల్లలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషీరొద్దీన్, ట్రాఫిక్ ఏ.సి.పి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

### వాల్ పోస్టర్ ని ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 18 న హైదరాబాద్ లోని ధర్మచౌక్, ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి వేములవాడ పట్టణంలో సోమవారం వాల్ పోస్టర్ ను రాష్ట్ర విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ట్రంప్--ఆదాని--మోదీ మధ్య జరుగుతున్న వ్యాపార ఒప్పందాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఈ పోరాటాన్ని చేపడుతోంది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజలను ఇంకా ఎంతకాలం మోసం చేస్తారని



ప్రశ్నిస్తు కొద్దిమంది కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. వ్యవసాయం, పాడి పరిశ్రమలను నిర్లక్ష్యం చేసి విదేశీ సంస్థలకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని, దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 140 కోట్ల భారతీయుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో దేశ ప్రజలు ఈ విధానాలకు గట్టి సమాధానం ఇస్తారని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకత్వానికి మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. ఇటువంటి ప్రజావ్యతిరేక విధానాలను యూత్ కాంగ్రెస్ ఎప్పటికీ సహించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొడగాని వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్, ముకుంద రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, నాగం మురళి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎన్నారపు సాగర్, పసుల అనూక్, సందెల శేష్ కుమార్, అక్కి సునీల్, ఇర్ఫాన్ షేక్, మల్లారం రాజేందర్, గసికంటి అశోక్, మ్యాధరి జాన్, సన్నీ, అశోక్, విశ్వాస్, తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నప్పుడే చదువుకు సార్థకత

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్
### విజయగిరి బిక్షపతి
### వీడ్కోలు కార్యక్రమంలో దిశా నిర్దేశం

వాస్తవం : హుస్నాబాద్

విద్యార్థులు ఉన్నత స్థానం పొందినప్పుడే చదువుకు సార్థకత ఏర్పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అన్నారు. సోమవారం హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు ఫేర్ వెల్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... డిగ్రీ కళాశాలలో మూడు సంవత్సరాల పాటు కలిసి తిరిగిన అనుబంధాన్ని, మధుర అనుభవాలను ఎ




ల్లావేళలా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. కళాశాలను వదిలిపెట్టడం విద్యార్థులకు కొంత బాధాకరంగానే ఉన్నప్పటికీ పై చదువులు చదువుకొని, మంచి ఉద్యోగం ఉపాధి పొంది సమాజ సేవ చేయడానికి కృషి చేయాలని డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను కోరారు. కళాశాలలో ఉన్నన్ని రోజులు చాలా సంతోషంగా గడిపిన చివరి సంవత్సరం విద్యార్థులు, ఒక్కసారిగా అందరినీ విడిచి పోతున్నందుకు కొంత ఉద్వేగానికి లోనయ్యారు. వేదికమీదకు వచ్చి కళాశాలతో, అధ్యాపకులతో తమ అనుభవాలను జూనియర్ విద్యార్థులతో పంచుకున్నారు. జూనియర్ విద్యార్థులకు బాగా చదువుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఆటపాటలతో విద్యార్థులు సంతోషంగా కార్యక్రమాన్ని ఆసాంతం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు నిర్వహించగా, కళాశాల అధ్యాపకులు అనిల్ కుమార్, బాలరాజు, చంద్రమౌళి, విజయ, ఫాతిమా, నాయనా దేవి, సుధామాధురి, కుమారస్వామి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, శ్రీనివాస్, చుక్కా, మజీద్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిచేను గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

### సెల్‌ఫోన్లో మాట్లాడుతూ ప్రయాణం
### యమపురికే దారి తీయొచ్చు

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, కోమటి చేను గ్రామంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి 99 రోజుల " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, కోమటిచేను గ్రామ సర్పంచ్ జాడి మాణిక్య శంకర్ మాట్లాడుతూ, ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించకపోవడం,



అతివేగంగా వాహనాలు నడపడం, మరియు మద్యం తాగి వాహనాలు నడపడం సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ప్రయాణం చేసేటప్పుడు, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం సీటు బెల్టు పెట్టుకోవడం వంటి రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని, ఎట్టి పరిస్థితులలో మద్యం తాగి వాహనాలు నడపరాదని, ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తెలుసుకొని నిబంధనలకు అనుగుణంగానే వాహనాలు నడపాలని, కోమటిచేను గ్రామపంచాయతీ ప్రజలకు సూచించారు, ఈ రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఉపసర్పంచ్ కొడప అనంతరావు, వార్డు మెంబర్లు ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ గుమ్మడి శంకర్ పోలీసు సిబ్బంది, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



వాస్తవం : మంథని

సోమవారం శ్రీపాద రావు 27వ వర్ధంతి పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోగులకు పండ్ల పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆసుపత్రినీ ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకుంటూ,వచ్చిన రోగుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించారని సూపర్డెంట్ కు ఆదేశించారు.అనంతరం మంత్రి కార్యాలయంలో దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకొని ప్రతిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.అనంతరం ఇటీవల యూత్ కాంగ్రెస్ డిఎస్ఆర్ యువసేన వ్యవస్థ అధ్యక్షుడు బండ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీపాదస్మారక వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది.దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కొమరవెల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ విజయరమణరావు,ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్,చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.






# గాంధీ పేరిట రైతులకు టోపీ

## బాధితులకు అండగా బిజెపి పార్టీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

గాంధీ పేరు చెప్పి రైతులను నట్టేట ముంచి వారి నెత్తిన కుచ్చుటోపి పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరికాదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హితవు పలికారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్గూడా లో భూములు కోల్పోతున్న బాధితులకు అండగా బిజెపి పార్టీ న్యాయం కోసం పోరాటం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... స్థానికుల భూములను కాంగ్రెస్ పార్టీ అక్రమంగా లాక్కోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడా బాబుల కోసం రైతులను బలి చేస్తారా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పేదవారి ఆర్తనాథాలే వినిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడా బాబుల జోలికి వెళ్ళని ప్రభుత్వం రైతులను, పేదవారిని టార్గెట్ చేసి మానసికక్షోభకు గురి చేస్తుందని




ఆరోపించారు. బిజెపి పార్టీ ఎల్లప్పుడు బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల నుండి ఎన్ని కష్టాలు వచ్చినా పెద్దల నుండి వచ్చిన భూములను స్థానికులు కాపాడుకుంటూ వచ్చారని తెలిపారు. వారి భూములను లాక్కోవడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కన్వీనర్ మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, కొమురయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్ చేసిన హిజ్రా, కేసు నమోదు చేసిన పోలీసులు

వాస్తవం : జూబ్లీహిల్స్

కోరిక తీర్చిస్తానంటూ ప్రైవేట్ ఉద్యోగిని వలలో వేసి, అనంతరం బెదిరింపులకు గురి చేసి రూ.1 లక్ష 40 వేల రూపాయలు వసూలు చేసిన హిజ్రా వ్యవహారం హైదరాబాద్ నగరంలో సంచలనం సృష్టించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత నెల 28న టాస్ పబ్ సమీపంలో ఒక ప్రైవేట్ ఉద్యోగిని హిజ్రా పరిచయం చేసుకుంది. లైంగిక కోరిక తీర్చిస్తానంటూ అతడిని ఆకర్షించి, మాయ మాటలు చెప్పి ఒక గదికి తీసుకెళ్లింది. ముందుగా రూ.3,500కి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.అయితే గదికి వెళ్లిన తర్వాత హిజ్రా తన అసలు ఉద్దేశాన్ని బయటపెట్టి, ఉద్యోగిని బెదిరింపులకు గురి చేసింది. అతడి వద్ద ఉన్న వ్యక్తిగత వివరాలు, ఫోటోలు బయటపెడతానంటూ రూ.2 లక్షలు డిమాండ్ చేసింది. అంత డబ్బు వెంటనే లేకపోవడంతో బాధితుడు ఇంటికి వెళ్లి బంగారు గాజులు, ఇతర ఆభరణాలు నగదు కలిపి మొత్తం రూ.1 లక్ష 40 వేల విలువ చేసే సొమ్మును తీసుకువచ్చి ఆమెకు ఇచ్చాడు.ఇదిలా ఉండగా, శనివారం మళ్లీ బాధితుడి ఇంటి వద్దకు వెళ్లిన హిజ్రా




తన దగ్గర ఫోటోలు, వీడియోలు ఉన్నాయని చెప్పి మరలా బ్లాక్‌మెయిల్ చేయడంతో బాధితుడు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. చివరకు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించగా, జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నేడు 'వీ హబ్' నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం

## మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతే లక్ష్యం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం తెలిపారు.ఈ నేపథ్యంలో నేడు ఉదయం గం.11-00లకు ఐటి,ఎలక్ట్రానిక్స్ ఌ కమ్యూనికేషన్స్,పరిశ్రమలు,వాణిజ్యం శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 'వీ హబ్ (ఔజు ఌఖదీ) మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని' ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారా



లు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు.మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్,ప్యాకేజింగ్,నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు.అలాగే ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు.గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు.మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా,వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,కళాశాలల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో
# ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి

**మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**
**ఐటి,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

వాస్తవం : మంథని

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శాసన సభ్యులు విజయరమణ రావు, ఠాకూర్ మక్కా సింగ్, ఏ ఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐటి,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగుల సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముక్కుల సహేంద ర్ రెడ్డి, టీజీ ఈ



ఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్ టి ఐ మెంబర్ మంథని సురేష్, ఏ ఏం సి వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, అనంత రెడ్డి,మాజీ ఎంపీపీ కొండ శంకర్,మాజీ ఏ ఎంసీ చైర్మన్ ఆకుల కిరణ్,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పెండ్లి రమ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి,డీఎం శ్రీకాంత్,డి సి ఎస్ ఓ, సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి అనిల్ కుమార్,ఏ డి ఏ అంజనీ మిశ్రా, ఏవో నవ్య, ఏఎం సి కార్యదర్శి సతీష్,సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్లు,ఏ ఎంసీ డైరెక్టర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర పెట్టినా
# కేటీఆర్‌ను ఎవరూ పట్టించుకోరు

**బీఆర్ఎస్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చేశారు**
**14వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు కుంభం శివపటేల్**

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాద యాత్ర కాదు పొర్లు దం డాల యాత్ర పెట్టినా తెలంగాణ ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేద ని 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ డివిజన్ యూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు కుంభం శివపటేల్ స్పష్టం చేశారు.ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. కేటీఆర్,బీఆర్ఎస్‌పై నిప్పులు చెరి గారు."బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చినా పీకేదేమీ లేదు.బీఆర్ఎస్ అయినా,టీఆర్ఎస్ అయినా తెలంగాణ ప్రజలు వాళ్లకి వీఆర్ఎస్ ఇచ్చేశారు"అని పేర్కొన్నారు."కల్వకుంట్ల కుటుంబం అంటేనే కుట్రల కుటుంబం.పదేళ్లు తెలంగాణ అమరులను,ప్రజాసంఘాలను,ఉద్యో గ సంఘాలను గోస పెట్టారు"అని ఆరోపించారు."కొంగ జపం చేస్తున్న కేటీఆర్ గత పదేళ్లు ప్రజలనే కాదు సొంత పార్టీ నేతలను కూడా పట్టించుకోలేదు"అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డిని ఆకాశంతోపోలుస్తూ."రేవంత్ రెడ్డి ఆకాశం లాంటి వాడు.ఆకాశం పై ఉమ్మేస్తే వాళ్ల మొహంపైనే పడుతుంది. తుడ్చుకోలేక, కడుక్కోలేక కేటీఆర్ ఇబ్బంది పడుతారు"అని వ్యాఖ్యానించారు. "పాదయాత్ర కా దు పొర్లు దండాల యాత్ర పెట్టినా కేటీఆర్‌ను ఎవరూ పట్టించు కో రు. కేటీఆర్‌ను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి



లేదు.ఇప్పటికైనా సిగ్గు లేని పనికిమాలిన రాజకీయాలు మానుకోండి.తస్మాత్ జాగ్రత్త" అని శివపటేల్ హెచ్చరించారు.

# క్షణిక వేగం.. జీవిత కాలపు శోకం!

**హెల్మెట్టే 'శిరస్త్రాణం'.. ప్రాణాలకు 'రక్షా కవచం'**

**చింతలపల్లిలో 'అరైవ్-ఆలైవ్' గర్జన..**



వాస్తవం :ఎల్కతుర్తి

"నువ్వు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు కేవలం ఒక వ్యక్తిగా వెళ్తావు.. కానీ తిరిగి వచ్చేటప్పుడు నీ భార్యకు భర్తగా, పిల్లలకు తండ్రిగా, తల్లిదండ్రులకు కొడుకుగా రావాలి. నీవు క్షేమంగా తిరిగి రావడం నీ కుటుంబానికి అత్యంత అవసరం" అని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అత్యంత భావోద్వేగంతో వాహనదారులకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు చేపట్టిన 'అరైవ్–ఆలైవ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో భారీ ఎత్తున అవగాహన సదస్సు, బైక్ ర్యాలీ నిర్వహించారు.కేవలం వేదికల మీద ప్రసంగాలకే పరిమితం కాకుండా, సీపీ సన్ ప్రీత్ సింగ్ స్వయంగా హెల్మెట్ ధరించి బైక్ నడుపుతూ గ్రామ వీధుల్లో పర్యటించి ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఆయన వెంట సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత కూడా బైక్ నడిపి, హెల్మెట్ ధారణ ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ ర్యాలీలో వందలాది మంది గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సభలో చింతలపల్లి గ్రామస్తులు తీసుకున్న నిర్ణయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. "మా గ్రామంలోకి హెల్మెట్ లేని వాహనదారులకు ప్రవేశం లేదు" అని గ్రామ సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, రోడ్డు భద్రతలో తాము ఎంతటి నిబద్ధతతో ఉన్నామో చాటిచెప్పారు. ఈ సాహసోపేతమైన నిర్ణయాన్ని సీపీ మనస్ఫూర్తిగా అభినందించారు.అనంతరం సీపీ చేతుల మీదుగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, చేరాలు, ఎస్.ఐలు ప్రవీణ్ కుమార్, రాజు, గ్రామ సర్పంచ్ రజితా రవీందర్, మార్కెట్ చైర్మన్ సంతాజీతో పాటు భారీ సంఖ్యలో పోలీస్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టుల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టుల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110